ఇంటర్మీడియట్ (ఎంఈసీ) చదువుతున్నాను. డ్రాయింగ్ బాగా వేస్తాను. కార్టూనిస్ట్‌గా పని చేయాలనుంది. ఏ కోర్సు చదవాలి?
– పావని

డ్రాయింగ్ బాగా వేస్తాను...

■ మీరు డ్రాయింగ్ బాగా వేయగలను అంటున్నారు కాబట్టి, కార్టూన్లు వేయడం ఒక హాబీగా మొదలుపెట్టండి. మీరు వేసిన కార్టూన్లను వివిధ పత్రికలకు పంపుతూ మంచి పేరు తెచ్చుకోండి. ఆ తరువాత ఏదైనా పత్రికలో కార్టూనిస్ట్‌గా చేరవచ్చు. అలా కాకుండా, ఫ్రీలాన్సర్‌గా కూడా వివిధ పత్రికలకు, వాణిజ్య ప్రకటన సంస్థలకూ పనిచేయవచ్చు. కోర్సుల విషయానికొస్తే, కార్టూనిస్టుల కోసం ప్రత్యేకమైన కోర్సులు ఏమీ లేవు. యుడెమి, కోర్స్ ఎరా లాంటి ఆన్‌లైన్ వేదికల్లో కోర్సు చేయవచ్చు. మెరుగైన కెరియర్ కోసం డ్రాయింగ్ నైపుణ్యాలు అవసరమయ్యే సృజనాత్మక కోర్సులైన ఫైన్ ఆర్ట్స్, యానిమేషన్, విజువల్ ఆర్ట్, విజువల్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, డిజిటల్ గేమింగ్ డిజైన్ లాంటి కోర్సులు చేయండి. కార్టూన్లు వేయడంలో మరిన్ని మెలకువలు నేర్చుకోవడానికి ఎవరైనా ప్రముఖ కార్టూనిస్ట్ దగ్గర చేరి శిక్షణ పొందవచ్చు.

ఎంచుకునే ముందు ఆలోచించారా?

● కెరియర్ ఎంపికలో కౌన్సెలింగ్ ప్రాముఖ్యం

శ్వేత పదోతరగతి చదివింది. ఇంటర్‌లో ఏ గ్రూప్ తీసుకోవాలనే విషయంలో ఇంట్లో ఒకటే చర్చ. పదిలో ఎక్కువ మార్కులు వచ్చాయి కాబట్టి సైన్స్/ మ్యాథ్స్ గ్రూప్ తీసుకోవాలని, అలా అయితే కెరియర్ బాగుంటుందని ఇంట్లో వాళ్లు. తనకేమో వాటిపై అంతగా ఆసక్తి లేదనీ, చరిత్ర సబ్జెక్టు ఇష్టమనీ, అదే చదువుతానని శ్వేత.. ఎవరి ఆలోచన సరైనదో, ఏ నిర్ణయం తీసుకోవాలో ఎటూ పాలుపోని సందిగ్ధం. జీవితాన్ని నిర్దేశించే ఇంతటి ముఖ్య విషయాలు నిర్ణయించుకునేటప్పుడు ప్రొఫెషనల్ సహాయం ఉండటం ఉపకరిస్తుంది. ఇదే కాదు.. ఇటువంటి చాలా సమస్యలకు నిపుణులైన కెరియర్ కౌన్సెలర్‌లు సరైన విధంగా దారి చూపగలుగుతారు.

ఒక విద్యార్థి ఏం చదవాలి, పెద్దయ్యాక ఏం చేయాలి అనేది చాలా జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. చాలామంది తల్లిదండ్రులు ఈ అంశమై కంగారు పడుతూ ఉంటారు. ఇందులో విద్యార్థితోపాటు తల్లిదండ్రులు, టీచర్లు, ప్రొఫెషనల్ కౌన్సెలర్లు కూడా భాగం పంచుకోవాలి. చివరిగా నిర్ణయం మాత్రం విద్యార్థికే వదిలేయాలి. అప్పుడే లాభదాయకమైన ఫలితాలు వస్తాయి. కానీ దురదృష్టవశాత్తూ మన దేశంలో ఆ దిశగా పెద్దగా ప్రయత్నాలు జరగడం లేదు. చాలా తక్కువమంది మాత్రమే అన్నీ ఆలోచించి కోర్సులు ఎంచుకుంటున్నారు. ఉన్నత స్థాయి కుటుంబాల్లో విద్యార్థికి స్వేచ్ఛ దొరుకుతున్నా.. దిగువ, మధ్యతరగతి కుటుంబాల్లో ఈ విధమైన ఆలోచన తక్కువగా ఉంటోంది. చదువంటే కేవలం ఉద్యోగం కోసం మాత్రమే అనే భావన బలపడిపోయింది. నేర్చుకునే ప్రక్రియ ముఖ్యమనే ఆలోచనే కరవైంది. ఈ కారణంగానే విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎప్పుడంటే..

నేటి కాలం విద్యార్థులు చాలా వేగంగా ఉంటున్నారు. చిన్నప్పటి నుంచే వారేం కావాలనుకుంటున్నారనే విషయమై రకరకాలైన ఆలోచనలు మొదలవుతున్నాయి. అయితే దానికి సరిపోయే విధంగా 10వ తరగతి నుంచే వారికి సరైన గైడెన్స్ అవసరం. ఈ వయసులో వారికి తాము ఏం కావాలనే విషయమై వివిధ అభిప్రాయాలు ఏర్పడుతుంటాయి. వయసు పెరిగేకొద్దీ వాటికి స్థిరమైన రూపం వస్తుంది. ఆ వచ్చే ప్రక్రియలో తల్లిదండ్రులు, టీచర్లు వారికి మద్దతుగా నిలవాలి. విద్యార్థి ఆలోచనలను స్వేచ్ఛగా ఎదగనివ్వాలి. తమ సొంత ఆశలు, ఆశయాలను వారిపై రుద్దకుండా తమ జీవితం వేరు, తమ పిల్లల చదువు - కెరియర్ వేరనే విషయాన్ని గుర్తించాలి. అప్పుడే సరైన ఫలితాలు వస్తాయి, విద్యార్థి తాను అనుకున్నది సాధించగలుగుతాడు.

సమయం కావాలంటే..

కొందరు విద్యార్థులు ఇంటర్ లేదా గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక తర్వాత ఏం చేయాలో నిర్ణయించుకోవడానికి కొంత సమయం కావాలని భావిస్తారు. అలా తీసుకోవడంలో తప్పు లేదు. అందరూ ఏం అనుకుంటారో అని .. అడిగితే ఏం సమాధానం చెప్పాలో అని.. ఇలాంటి సమయంలో చాలామంది తల్లిదండ్రులు ఒప్పుకోరు. ఏదో ఒక కోర్సులో చేరిపోవాలని బలవంతం చేస్తారు. అది సరైన పద్ధతి కాదు. ఏం చేయాలో తెలియనప్పుడు ఏదో ఒకటి చేసి తర్వాత బాధపడేకంటే.. కొంత విరామం తీసుకుని ఆలోచించుకోవడం మంచిదే కదా? అయితే ఆ సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారా, లేదా జాగ్రత్తగా పరిశీలించాలి. విదేశాల్లో ఇటువంటి విషయాల్లో పిల్లలకు పూర్తి స్వేచ్ఛనిస్తారు. సంప్రదాయ కోర్సులకు విభిన్నంగా వారు ఏం చేయాలని భావించినా ప్రోత్సహిస్తారు. ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. చదువు, ఆసక్తి ఏదైనా పర్లేదు.. అందులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటే చాలా మెరుగైన అవకాశాలు, పేరు, డబ్బు అందుకోవచ్చు. కేవలం ఇవి చదివితేనే మంచి ఉద్యోగాలు వస్తాయంటూ ఏదీ ఉండదు. ఏం చేసినా చివరికి సంతోషంగా ఉండటం ముఖ్యం. 'మన రంగంలో మెరుగైనవారిలో మనమూ ఒకరం' అనే స్థాయిలో ఉండగలిగితే అదే అసలైన విజయం!

తీసుకోకపోతే..

సరైన సమయంలో కౌన్సెలింగ్ తీసుకోకపోతే విద్యార్థి తానేం చేస్తున్నాడో తనకే తెలియని అయోమయంలో పడతాడు. తోటివారిని అనుసరిస్తాడే తప్ప తనకంటూ సొంత మార్గం, లక్ష్యాలు ఉండవు. దాని వల్ల చివరికి ఏం అవుతాడో ఎటువంటి వృత్తిలోకి వెళతాడో అంచనా ఉండదు. అదృష్టంకొద్దీ కొందరు ఇలాంటి పరిస్థితుల్లో కూడా బాగా స్థిరపడిపోతూ ఉంటారు. కానీ అందరికీ అలా అవ్వదు కదా! గాలివాటుగా పోతే గమ్యం ఎలా ఉంటుందో చెప్పలేం. అందుకే సరైన ప్రణాళిక, తగిన లక్ష్యసాధన అవసరం.

కౌన్సెలింగ్ ఎలా?

వీలైనంత వరకూ కెరియర్ కౌన్సెలింగ్‌ను 10వ తరగతి స్థాయి నుంచీ మొదలుపెట్టడం మంచిది. అప్పుడు విద్యార్థి ఏ విధంగా ఎదుగుతున్నాడనే విషయమై అందరికీ అవగాహన ఉంటుంది. విద్యార్థిని పూర్తిగా అంచనా వేసే తన బలాలు, బలహీనతలు, ఆసక్తులు, ఆలోచనలు అన్నీ క్రోడీకరించాలి. ఆఫ్‌లైన్‌లో కౌన్సెలర్లు నేరుగా విద్యార్థిని చూసి, మాట్లాడి, అర్థం చేసుకుని దీన్ని సులభంగా చేయగలుగుతారు. అయితే అందరికీ ఇలా అందుబాటులో దొరకడం సాధ్యం కాదు కాబట్టి ఆన్‌లైన్‌లో నాణ్యమైన ప్రమాణాలు కలిగిన కెరియర్ కౌన్సెలింగ్ వేదికలను ఆశ్రయించవచ్చు. నేరుగా కౌన్సెలర్లను కలిస్తే వచ్చే ఫలితాలు ఎక్కువ ఆశాజనకంగా ఉంటాయి. వారు విద్యార్థికి ఉన్న అవకాశాలు, వాటి మంచి చెడులు మాత్రమే చెబుతారు. నిర్ణయం మాత్రం విద్యార్థే తీసుకోవాలి. కౌన్సెలింగ్ కూడా హేతుబద్ధంగా జరగాలి. ఏ విధమైన కోర్సులకు, సంస్థలకు అనుబంధంగా లేని సొంత సంస్థలు/వ్యక్తుల ద్వారా జరిగితే విద్యార్థికి మంచిది. ఏది ఏమైనా బంగారు భవితకు బాటలు వేయడంలో కౌన్సెలింగ్ ప్రాముఖ్యాన్ని అందరూ గుర్తించాలి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్.

పరుగు కాదు

ఇప్పుడు చదువంటే మార్కెట్ వెనుక పరుగెత్తే సరుకుగా మారిపోయింది. అధికశాతం మంది డిమాండ్ ఉంటుందనే ఉద్దేశంతో సైన్స్/మ్యాథ్స్ గ్రూపులు, అందునా సాఫ్ట్‌వేర్ రంగంలోకి వెళ్లడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎక్కువ మంది విషయంలో చదువుకున్నదానికీ, చేస్తోన్న ఉద్యోగానికీ సంబంధం ఉండటం లేదు. తల్లిదండ్రులు సావధానంగా ఆలోచిస్తే, ఇలా గంపగుత్తగా విద్యార్థులంతా ఒకే విధమైన చదువులు చదవడం, ఉద్యోగాలు చేయడం భవిష్యత్తులో ఎంత ప్రమాదకరమో అర్థం అవుతుంది. ఓ పదేళ్ల తర్వాత ఏదైనా జరగరానిది జరిగి ఆ రంగం అభివృద్ధి తిరగబడితే ఒక్కసారిగా విద్యార్థుల జీవితాలన్నీ కుదేలవుతాయి. అన్ని రంగాలూ, అన్ని రకాలైన ఉద్యోగాలూ ఉంటేనే కుటుంబాలకే కాదు దేశానికి కూడా మంచిది. ఉద్యోగం, మెరుగైన జీతభత్యాలు మాత్రమే చదువు పరమార్థం కాకూడదు. ఏ విధమైన ఆదాయంతోనైనా దాని స్థాయికి తగినట్టుగా సౌకర్యంగా బతకొచ్చు, కానీ వృత్తిలో సంతృప్తి లేకపోతే జీవితాంతం నచ్చని పనిచేస్తూ బతకాలి. అదంత సులభం కాదు.

సర్కారీ ఉద్యోగాలు

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాలు తెచ్చుకుని స్థిరపడాలని కోరుకుంటున్నారు.. విద్యార్థికి ఆసక్తి ఉంటే ఇబ్బంది లేదు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగమైనా ప్రైవేటు ఉద్యోగమైనా పెద్దగా తేడా లేదన్న విషయాన్ని గుర్తించాలి. పింఛను సౌకర్యం తీసివేశాక అంతగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెంపర్లాడాల్సిన పనిలేదు. ప్రైవేటులో ఇంకా ఎక్కువ సంపాదన తక్కువ కాలంలోనే ఆర్జించే అవకాశం ఉంది. దీన్ని గుర్తించని చాలామంది విద్యార్థులు పీజీ, పీహెచ్‌డీలు చేసి కూడా ప్రభుత్వ రంగంలో చిన్న చిన్న ఉద్యోగాలకు పోటీ పడుతున్నారు. దీని వల్ల ఒక్కసారి ఆ చిన్నస్థాయి ఉద్యోగానికి అలవాటుపడితే తర్వాత చదువుకోవడం, కెరియర్‌ను మళ్లీ ఉన్నతస్థాయిలో నడిపించడం కష్టం అవుతుంది. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించాలి అనుకునేవారు చిన్ననాటి నుంచే దానికి తగిన సబ్జెక్టులు చదువుతూ అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటూ సన్నద్ధం కావాలి.

తల్లిదండ్రులకు..

కొందరు తల్లిదండ్రులు తమకు అంతగా అవగాహన లేకపోయినా చాలా శ్రద్ధ పెట్టి పిల్లల కెరియర్ కోసం ఆలోచిస్తూ ఉంటారు. అది అభినందించదగ్గ విషయం. కానీ వీరి సంఖ్య తక్కువ. చాలామంది ఎక్కువగా పట్టించుకుని అంతా వారే నిర్దేశించేయడం, లేదంటే పూర్తిగా పట్టించుకోకపోవడం చేస్తుంటారు. రెండూ సరి కాదు. పిల్లలకు ఒకపక్క ఆలోచనా స్వేచ్ఛను ఇస్తూనే మరోపక్క సరైన మార్గంలో పయనిస్తున్నారా లేదా అనేది జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. సమయం వచ్చినప్పుడు నిపుణులైన కెరియర్ కౌన్సెలర్ల సహాయం తీసుకోవాలి.

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌లు

న్యూదిల్లీలోని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ).. 342 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. జూనియర్ అసిస్టెంట్ (ఆఫీస్): 09
2. సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్): 09
3. జూనియర్ ఎగ్జిక్యూటివ్ (కామన్ కేడర్): 237
4. జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్): 66
5. జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైర్ సర్వీసెస్): 03
6. జూనియర్ ఎగ్జిక్యూటివ్ (లా): 18

అర్హత: పోస్టును అనుసరించి డిగ్రీ, బీకాం, ఐసీడబ్ల్యూఏ, సీఏ, ఎంబీఏ, బీఈ, బీటెక్, ఎల్ఎల్‌బీతో పాటు లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్.
వయసు: 04.09.2023 నాటికి సీనియర్/ జూనియర్ అసిస్టెంట్‌కు 30 ఏళ్లు, జూనియర్ ఎగ్జిక్యూటివ్‌కు 27 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: పోస్టును అనుసరించి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, కంప్యూటర్ లిటరసీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్, ఎండ్యూరెన్స్ టెస్ట్, డ్రైవింగ్ టెస్ట్ తదితరాల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 05.08.2023.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04.09.2023.
వెబ్‌సైట్: https://www.aai.aero/

ఎయిమ్స్ రాయ్‌బరేలీలో III పోస్టులు

రాయ్‌బరేలీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్.. కాంట్రాక్ట్ ప్రాతిపదికన 111 వివిధ టెక్నీషియన్స్/ పారా మెడికల్ స్టాఫ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. ఆడియోమెట్రీ టెక్నీషియన్- 01
2. క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్- 03
3. సీవీఎస్‌ఎస్‌డీ టెక్నీషియన్- 02
4. డయాలసిస్ టెక్నీషియన్- 04
5. ఈసీజీ ల్యాబ్ టెక్నీషియన్- 02
6. ఈఈజీ ల్యాబ్ టెక్నీషియన్- 01
7. ఐసీయూ టెక్నీషియన్- 05
8. ఆప్టోమెట్రిస్ట్- 02
9. ఓటీ టెక్నీషియన్- 05
10. పెర్ఫ్యూషనిస్ట్- 02
11. ఫిజియోథెరపిస్ట్- 02
12. రేడియాలజీ టెక్నీషియన్- 25
13. స్పీచ్ థెరపిస్ట్- 03
14. ట్రామా ఎమర్జెన్సీ టెక్నీషియన్- 05
15. ల్యాబ్ టెక్నీషియన్- 47
16. మానిఫోల్డ్ టెక్నీషియన్- 02

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో 10+2, డిప్లొమా, డిగ్రీతో పాటు పని అనుభవం.
దరఖాస్తు రుసుము: జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1,000, ఎస్సీ/ ఎస్టీ కేటగిరీకి రూ.500, దివ్యాంగులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఎంపిక: రాత పరీక్ష, పని అనుభవంతో.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2023.
రాత పరీక్ష తేదీ: 06-08-2023.
వెబ్‌సైట్: https://aiimsrbl.edu.in/recruitments

ముంబయి పోర్ట్ అథారిటీలో స్పోర్ట్స్ ట్రెయినీలు

ముంబయి పోర్ట్ అథారిటీ స్పోర్ట్స్ క్లబ్ 54 స్పోర్ట్స్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, క్రికెట్, హాకీ, కబడ్డీ, వాలీబాల్ తదితరాలు.
అర్హత: అభ్యర్థులు అంతర్జాతీయ పోటీ/ నేషనల్ స్థాయిలో పాల్గొని ఉండాలి.
వయసు: 18-25 ఏళ్లు ఉండాలి.
స్టైపెండ్: నెలకు రూ.14000 చెల్లిస్తారు.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
చిరునామా: JT. GENERAL SECRETARY Mumbai Port Authority Sports Club, 2nd Floor, Railway Manager's building, Ramjibhai Kamani Marg, Near Vasant Hotel, Ballard Estate, Mumbai-400 001.
దరఖాస్తు చివరి తేదీ: 26.07.2023.
వెబ్‌సైట్: https://mumbaiport.gov.in/

ఐఐఎం-కాశీపుర్‌లో 40 ఉద్యోగాలు

కాశీపుర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) 40 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ సీనియర్ అడ్మిన్ ఆఫీసర్, ఇంటర్నల్ ఆడిట్ ఆఫీసర్, అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ తదితరాలు.
విభాగాలు: ఎస్టేట్, ఇంటర్నల్ ఆడిట్, జనరల్ అడ్మిన్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో గ్రాడ్యుయేషన్/ మాస్టర్స్ డిగ్రీ/ పీజీ డిప్లొమా.
వయసు: 40-62 ఏళ్లు ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 19.08.2023.
వెబ్‌సైట్: https://www.iimkashipur.ac.in/careers

ఎన్ఐసీపీఆర్-యూపీలో..

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రిసెర్చ్ (ఎన్ఐసీపీఆర్) 24 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, ల్యాబొరేటరీ అటెండెంట్.
విభాగాలు: లైఫ్ సైన్సెస్, ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో 10వ తరగతి/ 12వ తరగతి/ బ్యాచిలర్స్ డిగ్రీ/ ఇంజినీరింగ్ డిగ్రీ/ ఇంజినీరింగ్ డిప్లొమా.
వయసు: 25-30 ఏళ్లు ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 16.08.2023.
వెబ్‌సైట్: http://nicpr.org/career/

భాషలు తెలిస్తే భలే కొలువులు!

అంతర్జాతీయ కంపెనీలెన్నో వివిధ దేశాల్లో పరిశ్రమలను నెలకొల్పుతున్నాయి. దీంతో ప్రధానంగా ఆంగ్లంలో ఉన్న సమాచారాన్ని బహుళ ప్రాంతీయ భాషల్లోకి అనువదించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలంటే ఇంగ్లిష్‌తోపాటు స్థానిక భాషల మీదా పట్టు సాధించాలి. ఇలాచేస్తే అవకాశాలెన్నో తలుపుతడతాయి. అవేమిటో చూద్దామా?



ట్రాన్స్‌లేటర్లు:
మార్కెటింగ్, మెడిసిన్, వెబ్‌సైట్లు, యాప్స్, పుస్తకాలు, లా, వీడియోల్లో సబ్‌టైటిలింగ్... ఇలాంటి విభిన్న అంశాల్లో అనువాదకుల అవసరం ఎంతో ఉంటుంది. అంతర్జాతీయంగా ఆంగ్లంలో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించాల్సి ఉంటుంది. కాబట్టి ఇంగ్లిష్ మీద, ప్రాంతీయ భాష మీద పట్టు సంపాదించినవాళ్లు అనువాదకులుగా చక్కని అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు.

ప్రూఫ్‌రీడర్లు:
ఏదైనా ఒక వ్యాసం లేదా పుస్తకాన్ని ప్రచురించే ముందు.. ఎలాంటి అన్వయ, అక్షరదోషాలు లేకుండా చూడాలి. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు ప్రూఫ్‌రీడర్లు. వివిధ వెబ్‌సైట్లలోనూ అనేక అంశాల మీద సమాచారం అందుబాటులో ఉంటుంది. అలాంటప్పుడూ వీరి సేవలు అవసరమవుతాయి.

ఇంటర్‌ప్రెటర్లు:
ఏ విషయాన్నయినా ఇతరులకు అర్థమయ్యేలా వివరిస్తూ.. వ్యాఖ్యానించడం వీరి పని. అయితే ఇదంతా సాధారణంగా ప్రత్యక్ష వేదికల మీదే జరుగుతుంది. అంతర్జాతీయ సభలు, సమావేశాల్లో వీరి సేవలు అవసరం అవుతాయి. యునైటెడ్ నేషన్స్, వరల్డ్ బ్యాంక్ లాంటి.. అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఆంగ్లంలో మాట్లాడినప్పుడు.. వారి ప్రసంగాలను స్థానిక భాషలోకి వీరు అనువదించి చెబుతుంటారు. ఎన్నికల సమయంలోనూ, మత సంబంధ కార్యక్రమాలు జరిగినప్పుడూ వీరి సేవలను వినియోగించుకోవడం చూస్తుంటాం. ప్రసంగాన్ని వేగంగా అనువదించడం తోపాటు.. సందర్భోచితంగా మాట్లాడగలిగే నైపుణ్యమూ ఇంటర్‌ప్రెటర్లకు ఎంతో అవసరం.

కంటెంట్ క్రియేటర్లు
స్థానిక భాషలో వివిధ అంశాలపైన రాస్తుంటారు. అంతేకాకుండా ఆంగ్లంలో ఉన్న బ్లాగులు, వ్యాసాలను స్థానిక భాషల్లోకి అనువదిస్తుంటారు. అయితే ఇక్కడ యథాతథంగా అనువాదం చేయడం అనేదే ముఖ్యంకాదు. స్వేచ్ఛానువాదం చేయడంతోపాటు.. అర్థాలు మారిపోకుండా.. ఆసక్తికరంగా మలచడమూ అవసరమే.

డేటా ట్రెయినింగ్ ఇంజినీర్లు:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ) లకు డిమాండ్ పెరుగుతోంది. సాంకేతిక అంశాలపైన ముందుగా అవగాహన పెంచుకుని.. వాటిని ఇతరులకు అర్థమయ్యేలా బోధించాలన్నా ఇంగ్లిష్‌తోపాటు స్థానిక భాషల మీదా గట్టి పట్టు ఉండాలి.

డెస్క్‌టాప్ పబ్లిషింగ్:
ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ప్రింటర్ లింక్డ్ టెక్స్ టాప్ కంప్యూటర్ ద్వారా మ్యాటర్‌ను ప్రింట్ చేయడం తెలిసిందే. వివిధ వార్తలు, రిపోర్ట్‌లు, ప్రకటనలకు సంబంధించిన సమాచారాన్ని ఈ పద్ధతిలోనే ముద్రిస్తుంటారు. ఈ పద్ధతిలో నాణ్యత విషయంలోనూ రాజీపడాల్సిన అవసరం ఉండదు. ఇది కూడా పుస్తక ముద్రణ మాదిరిగానే ఉంటుంది. వివిధ భాషల్లో టైప్ చేయడం వచ్చినట్లయితే.. ఇంగ్లిష్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని స్థానిక భాషల్లోనూ ప్రచురించవచ్చు. వివిధ భాషల మీద పట్టు సాధిస్తే డీటీపీలో నాణ్యతా పెరుగుతుంది.

ప్రాడక్ట్ మేనేజర్లు:
కొన్ని కంపెనీల వివిధ సాంకేతిక పరికరాలను ఉత్పత్తి చేస్తుంటాయి. వీటిని వివిధ స్థానిక మార్కెట్లో విక్రయించాలి. వాటిని వినియోగించాల్సిన విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలూ, ప్రయోజనాలనూ ప్రాంతీయ భాషల్లో సరళంగా వివరించగలగాలి. కొంతమందికి తప్ప.. వినియోగదారులం దరికీ ఇంగ్లిష్ రాకపోవచ్చు. అలాంటప్పుడు వారికి అర్థమయ్యే స్థానిక భాషలో పరికరాల గురించి చెప్పగలగాలి. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తారు ప్రొడక్ట్ మేనేజర్లు. వీరు ఉత్పత్తుల సమాచారాన్ని వినియోగదార్లకు తెలిసిన భాషలో అర్థమయ్యేలా వివరిస్తారు.

వర్క్ ఫ్రమ్ హోమ్

వీడియో మేకింగ్/ఎడిటింగ్

సంస్థ: హ్యాపీ మైండ్
స్టైపెండ్: నెలకు రూ.1,000-1,500
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: యానిమేషన్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్, వాయిస్‌ఓవర్ నైపుణ్యాలు
internshala.com/i/f78234

లీగల్ కంటెంట్ క్యూరేషన్

సంస్థ: లాటెక్
స్టైపెండ్: నెలకు రూ.6,000-8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/6b4bfb

డిజిటల్ ఆర్ట్ (పని)

సంస్థ: లాటెక్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: అడోబ్ క్రియేటివ్ సూట్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, డిజైన్ థింకింగ్, డిజిటల్ ఆర్ట్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
internshala.com/i/b55682

ఎకడమిక్ కౌన్సెలింగ్ (టెలి కాలింగ్)

సంస్థ: లాటెక్
స్టైపెండ్: నెలకు రూ.10,000

ఇంటర్న్‌షిప్‌లు

దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెటింగ్, సేల్స్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/7dec6a

ఏఫ్టర్ ఎఫెక్ట్స్ అండ్ గ్రాఫిక్ డిజైన్

సంస్థ: లాటెక్
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, క్రియేటివ్ సూట్, ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, ప్రీమియర్ ప్రో, కోరల్ డ్రా, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
internshala.com/i/2938e6

మోషన్ గ్రాఫిక్స్

సంస్థ: ఎస్ఈఎం లీప్ డిజిటల్ మీడియా
స్టైపెండ్: నెలకు రూ.11,000-25,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, క్రియే